# అర్ధరాత్రి హత్య

కె. పి. రావు

“ఇదేనాండీ రంగయ్యగారి భవనం?” అని ప్రశ్నించాడు ఆ యువకుడు.

“అవునండి. ఇదేనండి” అని జవాబిచ్చాడు అరుగుపైన కూర్చొని ఉన్న రంగయ్యశెట్టి.

“నేను యీ ఊరికి క్రొత్తగా వచ్చానండి. ఇల్లుకొరకు వెతుకుతున్నాను” అన్నాడు.

ఆఊరిలో రంగయ్యశెట్టిది పెద్ద భవంతి. ఆయన ఆ భవనంలో ఒక ప్రక్కభాగంలో ఉండి మిగిలిన భవనం అద్దెకు యిస్తుండేవాడు. భవనం అన్ని హంగులతో కలకలలాడుతున్నది. కాని అద్దెమాత్రం చాలా ఎక్కువ చెప్పేవాడు. అద్దె ఎక్కువ మూలంగా శెట్టి భవనంలోనికి ఎవరూ అద్దెకు దిగేవారు కాదు. రంగయ్యశెట్టి బెంగపెట్టుకున్నాడు ...... ఇన్నాళ్లకు మళ్లా తన యింటిలో అద్దెకు దిగుటకు వచ్చేరని తెలవగానే ఆనందం పట్టలేకపోయాడు. ఆ యువకుడి పేరు రామారావు. అతడు ఊరంతా మంచియిల్లుకోసం తిరిగాడు. కాని మంచిఇల్లు ఎక్కడా దొరకలేదు. రంగయ్యశెట్టి యిల్లు చూచి చాలా సంతోషించాడు రామారావు. రంగయ్య చెప్పిన ఎక్కువ అద్దెకు కూడ ఒప్పుకొన్నాడు. రామారావు యింటికి అడ్వాన్సు యిచ్చి రెండు రోజులలో భార్యను తీసుకొనివచ్చి యింటిలో ప్రవేశిస్తానని చెప్పి వెళ్లిపోయాడు.

రెండు రోజులు గడచిన తరువాత రామారావు భార్యను తీసుకొని వచ్చి యింటిలో ప్రవేశించాడు. భార్య స్వభావం భర్త స్వభావం పరస్పర విరుద్ధమైనవి. వారిద్దరు ప్రతీ చిన్న విషయానికి దెబ్బలాడుకొనేవారు. ఒకరు తూర్పు అంటే మరొకరు పడమర అంటారు.

రంగయ్యశెట్టి వీరి తగవులు తీర్చలేకపోయేవాడు. రాకరాక వీళ్లు యింటిలో అద్దెకు దిగారు. వీళ్లుపోతే యింత అద్దె యిచ్చేవారు మరి దొరకరని రంగయ్య ఆరాటం.

“ఏమండీ రామారావుగారూ మీరు యిలాగ ప్రతివిషయానికి ఆడవాళ్ళతో పోట్లాడుతుంటే ఎట్లాగండి? మనం మగవాళ్ళం ఏదో విధంగా సర్దుకుపోవాలిగాని” అని రామారావుకు నచ్చచెప్పపోయేవాడు.

కాని రామారావు యివి ఏమీ వినేవాడు కాడు. ఇలా కాదని రంగయ్యశెట్టి సుశీలకు నచ్చచెప్పబోయాడీవిధంగా – “చూడమ్మా! ప్రతివిషయానికి కిట్లా దెబ్బలాడుతే ఎట్లా సంసారంచేస్తావమ్మా? చూచి చూడనట్లు తప్పుకొని పోవాలికాని” అని.

సుశీల యిది విని “మీకు తెలియుములెండి. యీయనకు తన పంతమే నెగ్గవలెనని గర్వం. నేనేనా అంత తక్కువదాన్ని” అనేది.

రామారావు సుశీలలమధ్య దెబ్బలాట జరుగనిరోజు లేదు. వీళ్ళ దెబ్బలాటలవలన ఆ వీధిలోనివారికి

## వృశ్చిక లగ్నంలో పెళ్లి

కోపంతో గోడమూలను వున్న తేలుని చూపించాడు గోపాలం.

సుబ్రహ్మణ్యం కీటక భీకరుడు! చిన్నప్పటినుంచీ తేళ్లను, పాములను చంపటం వాడికి సరదా! ధైర్యంగా ముందుకు నడిచాడు. తేలుని సమీపించి, వంగి, బాగా పరీక్షించాడు. కుడికాలు బూటుతో దాన్ని కదిపి క్రిందపడవేశాడు. అటూ యిటూ కదిపి చూశాడు. వెనక్కి తిరిగి అన్నాడు.

“మ్యునిసిపాలిటీ వాళ్ల చేత ఈమధ్య ఇంట్లో “స్ప్రేయింగ్” చేయించారా ?”

“అవును! నిన్ననే!” అన్నాను.

“మరి చెప్పవేం! ఆ తేలు చచ్చిపోయింది !”

అప్పటికి ప్రాణం కుదటపడింది. ఒక నిట్టూర్పు విడిచి ముహూర్తం మించకుండా పెళ్లికి చేరుకున్నాము.

★

రాత్రులందు నిద్ర లేకుండా పోయేది రంగయ్య శెట్టి "ఏదో కొత్త సంసారం కొద్దిరోజులకు వారే దెబ్బలాటలు మానివేస్తారు" అని సర్ది చెప్పేవాడు ఆవీధివారితో

ఒకరోజు అర్ధరాత్రి పెద్ద గలభా జరిగింది రామారావు యింటినుండి "అమ్మో! చంపకండి! చంపకండి!! బాబోయ్।" అన్న కేకలు వినిపించ సాగాయి వీధిలోనివారంతా నిద్ర నుండి అదిరిపడి లేచారు యింకేముంది - ఆ దుర్మార్గుడు ఆ పిల్లను చంపివేస్తున్నాడనిలాంతర్లు, కర్రలు పుచ్చుకొని పరుగెత్తుకొని వచ్చారు రంగయ్యశెట్టికి యీ కేకలు విని పై ప్రాణాలు పైనే పోయాయి భలే వారికి యిల్లు అద్దెకు యిచ్చాంరా భగవంతుడా అని అనుకోసాగాడు

ఆఖరుకు అంతా చేరి ధైర్యం చేసి రామారావుగది తలుపులు తెరవమనీ బాదారు గది తలుపులు తెరచుకొన్నాయి అందరు ఒక్కసారి ఆశ్చర్యపడ్డారు రామారావు చేతిలో ఒక ఎలుకను పట్టుకొని బయటకు వచ్చాడు అదిచూచి అందరూ ఒక్కసారి ఘొల్లున నవ్వారు ఎలుకంటే సుశీలకు భయమని అందరికీ తరువాత తెలిసింది. ఆమెను ఎలుకభయమునుండి రక్షించుటకు రామారావు ధైర్యంచేసి అర్ధరాత్రిన యీ హత్య చేశాడట! అందరూ తమ తొందరపాటుకు విచారిస్తూ నవ్వుకొంటూ యిళ్ళకు చేరుకొన్నారు ఆ రోజునుండి రామారావు సుశీలలమధ్య దెబ్బలాట జరగలేదు - ! ★



ఆంధ్ర బాలానందసంఘం, త్యాగరాయ నగర్ శాఖవార్షికోత్సవం క్రితం నెల జరిగినప్పుడు ఆశాఖలోని నృత్య విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యం

ఫోటో . పి గంగాధరరావు, మద్రాసు.